# కొంచెం పైసలకథ

పురాణం సుబ్రహ్మణ్యశర్మ



ఈరయ్యాగోరు "మంచోడు". ఆయన కార్లో "యెనకసీట్లో పచ్చగడ్డిమోపు ఏయించుకు రాగలు." ఈరయ్యాగోరు ఎడ్ల బండికీ అంబాసిడర్ కీ వుండే "డిఫరెన్సు" పడగొట్టిన మొనగోడు. అదల్లా గుంచు దారి! యెదవ యంబాసిడరు సిగ్గోపిరి-గడ్డి మోపుకి, వులవల బస్తాల్కి, సిబ్బా తవుడూ తేడానికది యెడ్లబండికి సరౌ త్తదా? జెబ్బే – ఈరయ్యాగోరి పెల్లం చూరమ్మగోరికి యెదవది సయిలే తెలు. వొప్పుడా గొడ్లపాకలో పేడ దేపుతా. పిడకలు గొడతా అపుపిస్తది. ఓ కంబెట్టు గోదు. కాసులపే రెట్టుగోదు. సిల్కుపీర సుటుగోదు. చినీమాకెల్తే, యెదవబెంచీ కలాసుకెల్దది గాని కుర్చీకెల్లదు. కార్లో తల్లే ముసిలానా. అని ఈరయ్యాగో రెంఎర్సినా, రిచ్చాలో ఎల్దదిగాని కారెక్కదు సెడసిగ్గయితదిగావల్నా! ఈరయ్యాగోరు మంచోడే – గాని ముసిల్దిశానా సిరిక్కు. పూసిగ పుల్లెగిరి గోడాతలద్దె తానూ దాన్తో ఎగిరెల్లి దాన్నట్టుకోవాల్సిందే. పెడయినా పొడుకునేది సెక్కబల్లమివే. ఈరయ్యాగోరు సోపాల సతికిలబడ్డడు. పాను గినేస్తడు. సేడియోలో పిన్మాపాట లింటడు. మనిషి మంచోడే, కక్కుర్తి సేదుగాని ముసిల్దానికి జడు సడు.

'మగోడు పెళ్ళానికి జడొద్దా, దెయ్యానికి జడొద్దా. దేవుడికి జడొద్దా-' అంటది ఈరయ్యాగోరి పెల్లం చూరమ్మగోరు. చూరమ్మగోరింట్ల పిలేట్లు, పింగాడీ కప్పులయి తీసి బీర్వాలోంచి బయలెట్టదు. పిల్వరు గిన్నెలో పణ్ణాం, కూర, పప్పు, పులుసొండుతది. దించే పళ్ళెల దినవల్లగాదు. ఆకుల దినాల. సెంబులనీలు తాగాల. ఈరయ్యాగోరైనా సెప్పులింటొదలరాదు. దరిద్దరపది రోజు బట్టలు పిండుకొని అయే గట్టాల. బటలు రోజిడవాల. మరిగ కంపు కొడ్తే విప్పి మడతలు రెండ్రోజులుండ్రో జులు తొడిగి తిరగవల్లగాదు.


బాయికాడ చిమ్మెంటుపళ్ళెం గట్టించిరి. అందల యేపించిన గిలక అరిగిపోదని చూరమ్మ గోరు బయటోల్లని నీల్లకి రానీయదు. నుయ్యాల నీలు వాడకం నేక పసరెక్క. వుప్పగిలినయ్. ఈరయ్యాగోరు మంచోడే, ఝూమ్మని ఎంటనె పొంపెట్టించిండు. మీదన టాంకు గట్టించిండు.

పొంపుల నీరొస్తె పొంపుల. నూతల నీరొస్తె నూతల నాగడనికి వింజన పెట్టించిండు. చూరమ్మగోరు గుణుసుద్ది.

"యెల్లెల్లి పే ముసిల్దానా– స్పేటసుగుంటదే యెవ్రిముండా" అంటు ముద్దుగ తిటిండు.

"సు పృక్ం ద గ ముండెట్లయితా"నని చూరమ్మగోరు మాటకు మాట యిసిరింది.

"నాకాడ నువ్వెన్ఫిటే- నీకు స్పేటసు దెల్వదు. నా బొంద దెల్వదు. పేడ పిసు క్కోడపే దెబు . నా మెడకు ఉండయి గూర్సున్నావు ఫేసనుగ సిర గట్టవు. సై రెల్దారంటె కూడ రావు. చిగ్గయితదని




ముగం జాటు చేస్తవు నా కరవె, నీకు యాభై దాటుతుండగా యింకా చిగేటి? ఓ పిల లా, బొగ్గులా మరింగ పిడకలవ్వ నీకేటి తెల్దు. పి-సి" అని ఈరయ్యగోరు బొగులుమనిండు.

చూరమ్మగోరు కాస్త మెత్తబడ్డది.

"మరి బుడ్డడ్ని యెటరాదా? గొడ్లకాడ పని ఆడే జేసడు. పిడకలు ఆడే గోడకు తడతడు. మరిగ పార్గీలు వాడికలంట యిచ్చివస్తడు. ఈరయ్యగోరి చూరమ్మని కాల్మీద కాలేసుకు సోఫాలో గూకుంట. పిలేట్లు, సెంచాలంటదింట. కాల్లో సినేమాల కెల్త. మరి నాకు డాన్సులు జూయిస్తవా? అదేటది గ్లబ్బుల అడ్తది తెయ్యమని చిగిడిసేసి. బట్టలిడిసేసి...." చూరమ్మ మాటకడొచ్చి.

"ఓసి నీయవ్వ – యవ్వారం సాల దూరం బోతుండదే" అని పొటచేతల బట్టుక పగలబడి నవ్విండు ఈరయ్యగోరు.

"నవ్వులాటగాదు. బుడ్డోడ్ని సూడ మని సేతులు బిగదీసుకుని సెప్పింది చూరమ్మగోరు. ఈరయ్యగోరు మంచోడే. కారేసుగుని టవునిడిసి పల్లెకు బోయిండు. పటేదారంట అంబాసిడరను యడ్లబండి కన్న నాబెంగ తోలుకెల్లిండు. పప్పాయి పాంపావని గొడ్లను. మడుసుల్ని దారంట సప్పకుంటొ బెదరగొడ్త.

సింపిరిజుట్టు, కండ్ల పుసులోడ్త, గోసీ ఎటి నల్లగ కాలిన కొరకంచులాటి బుడ్డోళ్ళ నొద్దని – మంచి శావనసాయ, వొంటిన కండ, నెతిన క్రాఫింగ, సూడానికి జబరు గున్న సతేలు కొడుకు రావుడ్ని కారెనక సీట్ల గడ్డిమోపు నేసు గొచ్చినట్లు తోలు కొచ్చిండు. అయిదు బస్తాలొడ్లు, నెలకు మూడ్రూకల్లెక్కన ఏడాదికి బత్తెవిత్తానని బుడోడ్ని దీసుకు వొచ్చిండు. ఆడికి సంకురాత్రిరికి చొక్కాలాగూ. రెండు సుట్లు పచ్చడేసి వణం, అయిదు పైసల సాదరు కదు, ఎగసా గివ్వాల. చూరమ్మ గోరు గొల్లుమంది కొంప గుండవయి పోద్దని.

"మరి ఎగసా కదుసపుద్ది బుడ్డోడినెట్టు గుంటవదా" అని ఈరయ్యగోరు మంచిగ సెప్పిండు చూరమ్మగోరికి.

రావుడికి చూరమ్మగోరు దొడ్డంత దిప్పి జూయించింది. మొరికి సీపురిచ్చి పుల్లలు బోకుండ తుడవాలన్జెప్పింది. గోనెల గడ్డి కుక్కి సినిగిన గోన్సంచి పక్కలయేసు గొమ నిచ్చింది. గాలికి గొట్టుకొచ్చిన దొడిల పడ్డ దానిమ్మ సెక్క దినమని దినపెట్టింది. పక్కింట్ల యేమగున్న బొప్పాయిసెటు గోడమీదడి, కాయలిటు తొంగి సూస్తావుం దగా బుడ్డోడిసేత రాలగొట్టించి బియ్యం బుట్టల పండబెట్టింది. తినే దెవ్వరు? అయమ్మ తినదు. ఈరయ్యగోరు మంచోడేగాని బొప్పయి పండు దిండు. కుల్లబెట్టి కుల్లబెటి ఓ సెక్క దినరా మెదవా అని రాములుకు బెట్టింది. రాములు గేదకు బెటిండు. సద్దెన్నం గంజి నీలుబోసి ఉప్పుకర్రాల్సి, పచ్చడోసన జూపి సది చూరమ్మగోరు. రావుల్ని సెవట్లు గక్కేలా గొడ్డకాడ. పాసిపని జేయిస్తది. నీల్ల అన్నం పెడతది. 'సీ' యనుకుని రోసిండు రావులు. ఈరయ్యగోరు మంచోడే – రోజయిది పైసలు టంచనుగిస్తడు.

చూరమ్మగోరికి బుడ్డోడి కర్సు కాన ఎగస్టగుందని బెగిలింది. రావులు కాన జేగర్తగ పని జేసుకుంటడు – పర్లె గికను కుంది ఈరయ్యగోరి పెల్లం. ఈరయ్య గోరుండీదిల అల్లిల్లు రావుల్ని బిలుసు కొచ్చి సిన్నం సితక పను సెప్తుండరు. ఆడు నెమ్మిన అళ్ళ సిన్నసిన్న పను కాదనకుండజేస్తడు. అల్లిల్లు పది పైస లైదుపైసల బిల్లలిత్తె ఆయన్ని పాలల గొయ్యిదీసి దాసుకుని చివేమాలకె ఆడు రేత్తిరోరు సూడకుండ. ఈరయ్యగోరొ సుటుచినేమా అల్కాడ ఒంటికి గూసున్న రావుల్ని ఎనకమాల ముడ్డిమీన తన్నిండ్రు. ఆడట్లనె మురుక్కాలవల బోర్లగిలబడి లగెత్తిండు. ఈరయ్యగోరు మల్ల కారేసు గుని పప్పాయి పాంపావని గోల్జేసుకుంట పూరంత దిరిగి మెదవని కాపీవాసేలుకాడ జూటట్టుకుని కార్లేసుగుని యింటికీడ్సు కొచ్చిండ్రు.

చూరమ్మగోరు పులుకు పులుకుజూసి దొంగెదవా, దొంగముకం – పాలల్లో నీల్లు గలిపి మోసం జేస్తవురా అని సీపురుగట్ట దిరగేసింది.

నా సెరగ. నా నెరగనంట రావులు దెబ్బలు కాసుగుంట యేడ్సిండు, ఆడబిడ్డ వాడ్డు. అడుక్కుదిండు.

రావులికి మా సిన్మాల్పిచ్చి బటింది, అల్లిల్లు జెప్పిన సిన్న సిన్న పనుల్జేసి సిన్మాలకు లగెత్తుతుంటడు. ఈరయ్యగోరు మంచోడే. తంతుంటడు. చూరమ్మగోరు మంచిదే. సీపురు దిరగేసది. కూడెట్ట




అర్థి ఖవ్వకుండ దొంగెదవని తీర్మదిం.

* * *

వనోడెవ్వడయినా బిగిల్నా దొంగయిత డని చూరమ్మగారి వయిడియా. పాలోడి కల్ని పాలల్లా మరిగిన్ని నీల్లు కలపగుండ అల్లకొలలతగ్గియకుండా, ఈడెట సిన్మా జూ సడు? చూరమ్మగోరికి కూడ చెక్కెటి నాగ రావులు దిరుగుతుండాల. సిన్మా పిచ్చెట్టినోడు సెడ్డోడయితడు. సెడ్డోడు సెడతడు. సెడగొడడు. దొంగతిన్ని దింటడు. దొంగపన్లు జేస్తడు. కొట్టిన దిట్టిన రావులుబొమ మూడాలిందే. చినిమాల్కానడు. సూరమ్మగోరిక్కూడ ఈ యెదవకి డబ్బు లెవుడిస్తన్నడు, యెవుడీడ్ని చినిమాల కంపిస్తున్నడని పెద్ద దిగులట్టింది.

రెండ్రోజుల రెండెట్లకెండ గట్టింది శాంపిల్‌గా. ఆడింటినుంచి లగెత్తినాడు. ఈరయ్యగోరు మంచోడె. ఎదవలంట కారేసుకు రోడ్డుమీన దిరగాలంటె అసయ్యం. స్టాటను గుండదు. చూరమ్మగోరీదీదందర్ని పేర్పేరా దిట్టిన దిటు దిటకుండ సెతదిట్టింది. బుడ్డోడ్ని పెడ గొడతన్నరని, అల్లకెగస్పార్టిగలెగదిస్తన్నారని. ఈరయ్యగోరు మంచోడె. బుడ్డోడ్ని దెచి నంద్కూ ఈ దియాదంత గోలవుతుండె దూరమ్మగోరు నొర్మూసుక పడుండేదికాదె.

ఈదీదంత గోలవుతుండె - నిజాని కెవురూ రావుల్ని బిల్సింత కూడెటలేదు. బోగట్టాండగనేదు. ఆడిష్టరీ అక్కెవులూ కెలకలేదు. చూరమ్మే ఈది ఈదింతా పుల్లుచ్చుగు ఝరిగాలప గెలుకుతున్నటు గెలుకుతుండె

* *

రావులికి సెడకసంగుంది. బొంపు మంచినీలు తగిండు. రోడుమీన దొరికిన ఎంగిలు బీడీలు కాల్సిండు. చినెమా అల్ల టికెట్టు గోడల పక్కన పండుండడు. ఈది మీన కొట్లకాడ కుక్కలో కొటాడతాఆడే తొంగుండడు. అల్లిదిలోని మడుసులు అలీల్లి "పోరా యెదవా ఈరయ్యగోరు మంచోడు. కొల్కద వడ' మన్నరు ఆడు వడనన్నడు.

"మా వూరుబోతా తొంబై పైస అయిద్ది" వొవురి తరు. ఒగటా రెండా- తొంబై పెసలాయె.

ఇదమన్నా చూరమ్మ తిడద్దాయె. పైస లిచ్చి దిశైవుడు ఓంటడా ముసిలమ్మ సేత రావులికి తొంబై పెసలు కాన తొంబయి పెసలంటె పదిబిల్లలు. ఇరవై బిల్లలు పోగవాలె. కలు విరుగుతుండయ్. వొవు రితరు? వొవురూ యియ్యరు.

జబడుగ తాటిపండసుమల్లె నిగనిగలాడా కలాగుక్కుండే రావులు పీనిగల్లె అయిండు.

పోరెదవా,అయయ్య కాల్మొదడమంటె, నా నెల్లసు నా నింటికేపోతా లేదా సస్తా నంటడు కుర్రెదవ.

రావులికి తొంభై పైసల్లు పోగయేం దికి నాలుగు దినాలట్టింది, ఆడు రోదంటదిరిగి సావులకాడ. పిసమారెక్కటుకాడ పల్ల దుకానాల్దగ్గిర సిన్నసిన్న కాకిరీల్లేపి నాల్రోజులకి తొంబె పెసలయినె -

రావులు తూల్తతూల టికెటుకోయిప్పి టస్సెక్కిండు ఆలూరికి దుమ్ము లేపుగుంటా బస్సు పాంయిపాంయిమంటా, రుబురుమంట లగెత్తింది.

* * *

చూరమ్మగోరు పీరెగ్గటి పేడ తొక్కుతావుంటె. ముక్కుకి తుండద్ద వెట్టుగుని ఈరయ్యగోరు.

"అమీ - ఆడు ఆలూరికెల్లిండంట" అని రావులు కవురు మోసుగొచ్చిండు.

"సచ్చినోడు! నీకెట దెల్సయ్యా?" అంది చూరమ్మ పేడ తొక్కుతా.

"నువాండ్ని దొంగెదవన్న వంట.అది గోప వొచ్చిందింది.అల్లి నాన్న సెప్పిండు."

"ఎపెటా - ఆడు దొంగెదవకాదూ? మరి చిల్కాలగెటా బోయిండు?"

"కూలే సేవోడంట ట"

'మనకు తెలకుండా దొంగెదవ పూర్తె సేవోడా సిన్కలకి" అని రెట్టించింది చూరమ గోరు. కాసేపాగి - "మరాడికి తొంబై పెసలెవురిచిర్నట్టా అంది చూరమ గోరు.

"యేమో" నన్నడు ఈరయ్యగోరు ముక్కుమీద తుండు దియ్యకుండ.

"ఈ యూదీదంతా దొంగదవలే'నంది కసిక్కిన తొక్కుతా - పే....డ!

మాట్లాడనేదు.

ఈరయ్యగోరు మంచోడే. ★